నేటి నుంచి పోలింగ్ సిబ్బందికి శిక్షణ

•నోడల్ అధికారి శ్రీధర్‌సుమన్

శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా నోడల్ అధికారి శ్రీధర్‌సుమన్

పాలమూరు, ఏప్రిల్ 5 : మహబూబ్‌నగర్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల పోలింగ్ సిబ్బందికి ఈనెల 6వ తేదీ నుంచి 8వరకు నిర్వహించబోయే మొదటి శిక్షణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నోడల్ అధికారి శ్రీధర్‌సుమన్ తెలిపారు. కలెక్టర్ రవినాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం శిక్షణ కేంద్రాల్లో ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని తెలిపారు. తాగునీరు, ఫ్యాన్లు, డ్యూయల్ డెస్క్‌లు, ఫారం-12 కోసం ప్రత్యేక కౌంటర్ తదితర వసతులను పరిశీలించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గ సిబ్బందికి ఎంవీఎస్ కళాశాలలో 2,087 మందికి, జడ్చర్ల నియోజకవర్గానికి సంబంధించి బీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో 1,376 మందికి, దేవరకద్ర నియోజకవర్గం వారికి బాలికల జూనియర్ కళాశాలలో 1,322 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 6,7తేదీల్లో పీవో, ఏపీవోలకు, 8న ఓపీవోలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1,233 మంది పీవోలు, 1,219మంది ఏపీవోలు, 2,355 మంది ఓపీవోలు హాజరుకానున్నట్లు వెల్లడించారు. వీరికి ఆరుగురు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, 26మంది మాస్టర్ ట్రైనర్లు, 26 మంది సాంకేతిక సిబ్బంది శిక్షణ ఇస్తారన్నారు. ఎన్నికల శిక్షణకు వచ్చే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన ఫారం-12 దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రైతులను నట్టేట ముంచిన రేవంత్ సర్కారు

మాట్లాడుతున్న జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 5 : అమలుకాని గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి సర్కారు రైతులను నట్టేట ముంచిందని మహబూబ్‌నగర్ జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య అన్నారు. శుక్రవారం జడ్చర్లలోని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటాలకే పరిమితమయ్యిందని, క్షేత్రస్థాయిలో రైతులను ఆదుకోవటంలో పూర్తిగా విఫలమైందన్నారు. రూ.2లక్షల రుణమాఫీ, పంటకు కనీస మద్దతు ధరతోపాటు బోనస్, రైతుబంధు ఎకరాకు రూ.15వేలు ఇస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకుందన్నారు. ఇచ్చిన హామీల మేరకు నేటి వరకు ఒక్కమాట నిలబెట్టుకోలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వహయాంలో ఏడాదికి రెండు పంటలు సమృద్ధిగా పండించి రైతులు ఎంతో సంతోషంగా ఉండేవారన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. శనివారం అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుదీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. జడ్చర్ల తాసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న రైతుదీక్షలో రైతులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు మురళి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రణీల్‌చందర్, రామ్మోహన్, ఇంతియాజ్, పర్వత్‌రెడ్డి, విజయ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరితేనే డీడీలు తిరిగి చేల్లిస్తారా?

• యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహయాదవ్

మాట్లాడుతున్న లక్ష్మీనరసింహయాదవ్

దేవరకద్ర, ఏప్రిల్ 5: గొర్రెల కోసం కట్టిన డీడీలు తిరిగి చెల్లించాలంటే కాంగ్రెస్ పార్టీలో చేరితేనే ఇస్తామనడం తగదని అఖిల భారత జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనరసింహయాదవ్ అన్నారు. శుక్రవారం దేవరకద్రలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో డీడీల డబ్బులు అక్కడి అధికారులు లబ్ధిదారులకు తిరిగి చెల్లించారని, మహబూబ్‌నగర్ జిల్లా అధికారులే ఇవ్వడం లేదన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో డీడీలు తిరిగి చెల్లించాలంటే గొల్ల కురుమలు కాంగ్రెస్ పార్టీలో చేరాలని, ఆ పార్టీ నాయకులు కోరడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు డీడీలు వాపస్ చేయకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. సమావేశంలో చిన్నచింతకుంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోటరాము, దేవరకద్ర మండల మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, నాయకులు గుంతపల్లి ఆంజనేయులు, యాదయ్య, రాంబాతు, వెంకటేశ్, వీరేశ్, నరసింహ, శివ తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE, AT JADCHERLA
O.S.NO. 156 OF 2022
NOTICE THROUGH PAPER PUBLICATION
To,
Cheekuri Ramulu S/o Cheekuri Nagiah, age about: 42 years, Occ: Agriculture, R/o H.No.17-103, Bandamedipally Village, Jadcherla Mandal Mahabubnagar.
Respondent/Defendant No.2
Whereas the above mentioned Petitioner/Plaintiff has filed the above suit for perpetual injunction, before the Hon'ble Court, against the defendants as not to interfere to the suit schedule lands, against the defendants, their men, agents, workmen, and any person claiming through or under the defendants and perpetually restrained from interfering with the peaceful possession and enjoyments of the plaintiff over the suit schedule property. you are hereby directed to appear before the Hon'ble court on 16-04-2024 at 10.30 AM before the Hon'ble Court of Addl. Junior Civil Judge at Jadcherla, personally to answer the claims of the petitioners in respect of the subject suit schedule property, otherwise the matter will be decided in your absence in accordance with law.
// BY ORDER OF COURT//
MD. SHUJATH ALI Advovate
5-226/C, Bhavani Nagar X Road, Jadcheria, Mahabubnagar District.
Cell: 9703232541

మహిళ మృతిపై కేసు

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 5: మహిళ ఉరి వేసుకొని మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. స్థానికులు, ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గుడిబండకు చెందిన పానుగంటి లక్ష్మి(45) గురువారం ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందింది. మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ అడ్డాకుల పోలీస్‌స్టేషన్‌లో ఆమె కుమారుడు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, కూతురు, భర్త కృష్ణయ్య ఉన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం

నర్వ, ఏప్రిల్ 5 : మండలంలోని పాతర్చేడ్‌లో శుక్రవారం మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి అంబలికేంద్రాన్ని ప్రారంభించారు. బోలుబండ కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోలుబండ కతలప్ప, రిటైర్డ్ టీచర్ సంజన్న పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794

జడ్చర్లలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య

భూత్పూర్‌లో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ రాములు నాయకులు

దేవరకద్రలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పేదల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్

తెలంగాణ చౌరస్తాలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

మక్తల్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

పాలమూరు, ఏప్రిల్ 5 : భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతిని శుక్రవారం మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లా వ్యాప్తంగా అధికారులు, నాయకులు, ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన సేవలను కొనియాడారు. పేదప్రజల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్ అని మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే కలెక్టరేట్‌లో జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పాండు, డీఆర్‌డీవో నర్సింహులు, కలెక్టరేట్ ఏవో పాల్గొన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 5 : బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమని మహబూబ్‌నగర్ జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య అన్నారు. శుక్రవారం జడ్చర్లలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వివిధ పార్టీలు, ప్రజా, కులసంఘాల నాయకులు వేర్వేరుగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శంగా తీసుకోవాలి

భూత్పూర్, ఏప్రిల్ 5: భారత స్వాతంత్ర్య సమరయోధుడు జగ్జీవన్‌రామ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ గడ్డంరాములు, నాయకులు సత్యయ్యగౌడ్, వెంకటయ్య, యాదయ్య, రాము, శ్రీశైలం, రవి తదితరులు పాల్గొన్నారు.

సేవలు ఆదర్శనీయం

దేవరకద్ర, ఏప్రిల్ 5: భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ మండల నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దొబ్బలి ఆంజనేయులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సీతా నాయక్ పాల్గొన్నారు.

దేవరకద్ర మండలంలో..

దేవరకద్ర రూరల్,(కౌకుంట్ల) ఏప్రిల్ 5: జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, ఆయన ఆశయాలను భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలని కౌకుంట్ల తాసీల్దార్ ఎల్లన్న పిలుపునిచ్చారు. శుక్రవారం కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లోని పలుగ్రామాల్లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కౌకుంట్ల మండల కార్యాలయంలో మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు పాల్గొన్నారు.

మూసాపేట, అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 5: మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆయని చిత్రపటానికి అడ్డాకుల బస్టాండ్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే అడ్డాకుల, మూసాపేట తాసీల్దార్ కార్యాలయం, ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లోనూ నివాళులర్పించారు.

బాలానగర్‌లో..

రాజాపూర్(బాలానగర్), ఏప్రిల్ 5 : జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం బాలానగర్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం, బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యకూడలిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మిడ్జిల్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ సుశీల జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని తిర్మలాపూర్ తదితర గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, ఏప్రిల్ 5 : స్థానిక బస్టాండ్ చౌరస్తాలో శుక్రవారం జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు శాంతయ్య, నర్సింహా, హమీద్, రాజు, మల్లేశ్, నర్సిములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే..

మక్తల్ టౌన్, ఏప్రిల్ 5 : జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తన నివాసంలో ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర పోరాటంలో నిబద్ధత కలిగిన గొప్ప నాయకుడని కొనియాడారు.

ధన్వాడలో..

ధన్వాడ, ఏప్రిల్ 5 : ధన్వాడలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీలు నివాళులర్పించారు.

ఆశయ సాధనకు కృషి

ఊట్కూర్, ఏప్రిల్ 5 : జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం మండల కేంద్రంతోపాటు, గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. తాసీల్దార్ కార్యాలయం, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు శంకర్, ఎంపీటీసీ హన్మంతు, హాజమ్మ, నర్సింగప్ప, నారాయణ, కొండన్ భరత్, దశరథ్ పాల్గొన్నారు.

పేట కలెక్టరేట్‌లో..

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 5 : బాబు జగ్జీవన్‌రావ్ ఆశయ సాధనకు కృషి చేయాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కన్యాకుమారి అన్నారు. జగ్జీవన్‌రావ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని కలెక్టరేట్‌లో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హరినాథ్‌రెడ్డి, సీపీవో జీవరత్నం, డీడబ్ల్యూవో నరసింహా, అదనపు డీఆర్డీవో అంజయ్య, వసతిగృహ వార్డెన్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో..

నారాయణపేట రూరల్, ఏప్రిల్ 5 : బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రఘువీర్, నారాయణరెడ్డి, జనార్ధన్, విశ్వనాథ్, భానుప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

అడ్డాకులలో నివాళులర్పిస్తున్న యువజన నాయకులు

నవాబ్‌పేటలో..

మిడ్జిల్‌లో నివాళులర్పిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

కూలి డబ్బులు చెల్లించాలి

సమస్యలు తెలుసుకుంటున్న వెంకట్రామారెడ్డి

ఊట్కూర్, ఏప్రిల్ 5 : ఉపాధి కూలీలకు పెండింగ్ కూలి డబ్బులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామారెడ్డి అన్నారు. శుక్రవారం ఊట్కూర్ పెద్ద చెరువు, అవ్వ చెరువును సందర్శించి ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసున్నారు. పెండింగ్ వేతనాలను చెల్లించాలని, గిట్టుబాటు అయ్యే పనులను కూలీలతో చేయించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు జోగు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మెస్ బిల్లులు వెంటనే చెల్లించాలి

మాట్లాడుతున్న జాతీయ నాయకురాలు మమత

పాలమూరు, ఏప్రిల్ 5 : పెండింగ్ మెస్ బిల్లులు, డైట్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జాతీయ నాయకురాలు మమత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో 41వ జిల్లా మహాసభలను నిర్వహించారు. రెడ్‌క్రాస్ భవనం వద్ద అమరవీరుల జెండా ఎగురవేసి మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకుడు రాములు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మమత మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.7,800 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్, ఉపాధ్యక్షుడు ఈశ్వర్, రాధిక, కార్యదర్శి ప్రశాంత్ పాల్గొన్నారు.

రైతు సమస్యలపై పట్టింపేది?

ధన్వాడ, ఏప్రిల్ 5 : కాంగ్రెస్ సర్కారుకు రైతు సమస్యలపై పట్టింపు లేదని, అన్నదాతలు పంటలు ఎండి విలవిలలాడుతున్నా ఆయన సోయి లేకుండా ఉండడం విచారకరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొండారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలైనా రూ.లక్షల రైతులు మాఫీ చేయడంలో విఫలమైందని, మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని మాట తప్పిందన్నారు. మాటతప్పిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కోరారు.

బాధ్యతగా పనిచేస్తేనే గుర్తింపు

శంకరయ్యను సన్మానిస్తున్న డీఈవో రవీందర్

పాలమూరు, ఏప్రిల్ 5 : బాధ్యతగా పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుందని, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికై ఉద్యోగ విరమణ పొందిన శంకరయ్య సేవలు ఆదర్శనీయమని డీఈవో రవీందర్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో శంకరయ్యను డీఈవో సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆరోగ్యానికి క్రీడలు అవసరం

• పేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, ఏప్రిల్ 5 : ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరమని నారాయణపేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. పట్టణంలోని జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ గ్రౌండ్‌లో స్పెషల్ పార్టీ పోలీసులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. పోటీలను ఎస్పీ ప్రారంభించి మాట్లాడారు. అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ విరామంలో క్రీడలకు సమయాన్ని కేటాయించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీసీఆర్‌బీ డీఎస్పీ మహేశ్, ఎస్బీ సీఐ రాంలాల్, ఆర్ఐ నరసింహ, ఎస్సై భాగ్యలక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.50,116 విరాళం

మూసాపేట, ఏప్రిల్ 5: మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాషవాని లక్ష్మీనర్సింహయాదవ్ శుక్రవారం రూ.50,116లు చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మండలంలోని ప్రజల సహకారంతో అభివృద్ధి పనులను చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు తనవంతుగా సహకారాన్ని అందించానని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శివరాములు, రాజేశ్‌గౌడ్ ఉన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి: ఎంపీపీ

రాజాపూర్(బాలానగర్), ఏప్రిల్ 5 : బాలానగర్ మండల కేంద్రంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ వెంకటాచారి అన్నారు. శుక్రవారం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ భాగ్యమ్మ సహకారంతో 19బోర్లు వేసి మోటర్లు బిగించినట్లు తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి వెంటనే పాత బోరుమోటర్లను రిపేరు చేయించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, నర్సింహులు, రవి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతు సమస్యలపై బీఆర్ఎస్ నిరసన

పాలమూరు, ఏప్రిల్ 5 : జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఉదయం 9:30గంటలకు బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రైతు సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసన తెలుపనున్నట్లు ఎంపీపీ సుధాశ్రీ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరవుతారని, గులాబీ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతోపాటు రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

దేవరకద్రలో రైతు మహాధర్నా

దేవరకద్ర, ఏప్రిల్ 5: నియోజకవర్గ కేంద్రంలో నేడు (శనివారం) బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాలరాజు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా వరితో పాటు వివిధ పంటలకు మద్దతు ధర కంటే అదనంగా (బోనస్) రూ.500లు, అదేవిధంగా పంట నష్టం ఎకరాకు రూ.25వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని, అలాగే కౌలు రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా రూ.15 వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలుకు శనివారం స్థానిక ఎస్‌బీఐ సమీపంలో ఉదయం 9:30గంటలకు రైతు మహాధర్నా చేపడుతున్నామని, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. రైతులు, రైతు సంఘం నాయకులు, నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

ఇఫ్తార్‌లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, ఏప్రిల్ 5: రంజాన్ మాసంలో ముస్లింలు నిర్వహించే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ కోఆప్షన్ సభ్యుడు ఫారుఖ్ స్థానిక జామియ మసీద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారాన్ని అడ్డుకుంటాం

• ఎమ్మార్పీఎస్ నాయకుల హెచ్చరిక

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 5 : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించకపోవటంపై శుక్రవారం జడ్చర్లలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎంపీ టికెట్ల కేటాయింపులో మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రచారాన్ని అడ్డుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్, సీనియర్ నాయకులు కృష్ణయ్య, బాలయ్య, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి జంగయ్